International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.4, Issue-1(1), January, 2017
Impact Factor: 4.535; Email: drtvramana@yahoo.co.in

# మాదిరెడ్డి సులోచన నవలలో స్త్రీ సమస్యా చిత్రణ

**సయ్యద్ ఆఫ్రీన్ బేగం**

మాదిరెడ్డి సులోచన 1936లో హైదరాబాదు దగ్గరున్న శంషాబాద్‌లో జన్మించారు. ఉపాధ్యాయ వృత్తిలో వుండి అనేక నవలలు, కథలూ రాశారు. ఈమె ఇథియోపియో, జాంబియా దేశాలలో పర్యటించారు. గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదంలో 1983లో మరణించారు. లలితమైన భాష, కమనీయమైన కథా కథనము ఈమె నవలల్లోని ఆకర్షణలు. అందుచేతనే అధిక సంఖ్యలో పాదకులాదరిస్తున్నారు. 'ఆశయాల ఆఖరి మెట్టు' నవలలో ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే అక్రమాలను బట్టబయలు చేశారు. 'సంధ్య' నవలలోని కొన్ని సన్నివేశాలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. 'జీవనయాత్ర'లోని శాంతమ్మ సహన సౌశీల్యమూర్తిగా భారత నారీత్వానికి ప్రతీక. అతి స్వల్పకాలంలో గణంలోనూ, గణంలోనూ ఎన్నదగిన నవలలు వ్రాసిన మాదిరెడ్డి సులోచన నవలల్లో సన్నివేశ కల్పనా చాతుర్యమూ, వస్తువైవిధ్యమూ పాఠకుల ప్రశంసలు అందుకుంటున్నాయి.

స్త్రీల సమస్యల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధవహించి వాటి మీదే దృష్టి కేంద్రీకరించి రచనలు చేస్తున్న నవలాస్రష్టల్లో రచయితలూ రచయిత్రులూ కూడా ఉన్నారు. పూర్వ సాహిత్యంలో రచయిత్రుల సంఖ్య చాలా స్వల్పం. సాంఘికదురాచారాల అంధకారంలో నుంచి సంస్కర్తల చేయూతతో బయటపడిన స్త్రీలోకం  ఈనాడు పురుషునితో సమానంగా అన్ని రంగాలలో కృషి చేయటమే కాకుండా సాహితీలోకంలో కూడా సముచిత స్థానాన్ని సముపార్జించుకుంటోంది. మాదిరెడ్డి సులోచన గత మూడు దశాబ్దాలుగా రచనలు కొనసాగించిన ఈమె ఊహాలోకంలో విహరించకుండా తనకు నిత్యపరిచితమైన స్త్రీ సమస్యల్ని ప్రధానంగా చిత్రిస్తున్నారు.

విద్యావంతురాలయిన స్త్రీలో మానసికంగా ఆలోచనలో మార్పురావటంతో తరతరాల నాటి బానిసత్వాన్ని అంగీకరించలేకపోతోంది. పురుషుడితో  అహంకారం మాత్రం అలాగే ఉంది. ఆధునీక యువతి పూర్వాచారాలను గుడ్డిగా అనుసరించలేకపోవటంతో తన వ్యక్తిత్వాన్ని నిలుపుకోవటమే పెద్ద సమస్యగా  తయారయ్యింది. ఆధునిక యువతి పురుషుల ఆధిపత్యానికి  ఆస్కారమిచ్చే సామాజికాచారాలను ప్రతిఘటిస్తోందే గానీ పురుష ద్వేషం కాదు. విద్యావంతురాలయిన ఆధునిక యువతి ఎదుర్కొంటున్న అనంతమైన సమస్యల్ని గురించి ఈ నవలల్లో పేర్కొనటం జరిగింది. మహిళల సమస్యలు ఒకేరీతిలో లేకుండా వైవిధ్యంతో కూడుకుని అనేక రకాలుగా ఉన్నాయని తన నవలల్లో వివరించారు.

స్త్రీల సమస్యలను అత్యధిక శక్తివంతంగా చిత్రీకరించిన ప్రముఖ రచయిత్రిగా మాదిరెడ్డి సులోచన నవలలను మాత్రమే ఈ వ్యాసంనందు పేర్కొనడం జరిగింది. విద్యావంతురాలై తన వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకున్న స్త్రీకి మారని వ్యవస్థతో ఘర్షణ ఏర్పడింది. ఈ ఘర్షణ స్వరూపాన్ని, సమస్యలకు మూలాన్ని, వాటి పరిష్కార మార్గాన్ని వివరిస్తూ తమ నవలల్లో స్త్రీ లోకాన్ని జాగృతం చేయడానికి సంకల్పించుకున్నారు.

**నవలా సాహిత్యం**

20వ శతాబ్దంలో వాఙ్మయానికి వన్నెతెచ్చిన నూతన ప్రక్రియలలో నవలా రచన ముఖ్యమైంది. 'ఆధునిక యుగమున బహుజనాదరణమును గాంచిన వాఙ్మయ ప్రక్రియలలో నవల ఒకటి. ప్రాధాన్య ప్రాచుర్యములు రెండును కల విశిష్ట సాహితీ ప్రక్రియ నవల అని అంగీకరింపక తప్పదు. వస్తు విస్తృతియందు గాని, బహు పాత్ర ప్రవేశార్హత యందు గాని, వివిధ సన్నివేశ కల్పనా వైచిత్రి యందు గాని, నవల కెనవచ్చు సాహితీ ప్రక్రియయే లేదనుట అతిశయోక్తి కాదు'.

నవల సాహిత్యరంగంలో మహోన్నతమైన ప్రక్రియ. వ్యక్తుల జీవితాన్ని స్ఫురింపచేయటం వల్ల మనిషి జీవితానికీ, సామాజిక స్థితికి అతి చేరువలో ఉన్న ప్రక్రియ. సాంఘిక జీవనం కళ్ళకు కట్టినట్లుగా చిత్రించడం వల్ల నవల సంఘ జీవన దర్పణం అయింది. సాధారణంగా వ్యక్తుల మన: ప్రవృత్తి చిత్రణం నవలల్లో కనిపిస్తుంది. పాత్ర చిత్రణ ఎంత స్వాభావికంగా సత్యానికి సమీపంగా ఉంటే అంత ఉత్తమమని భావింపబడుతోంది.

'గద్య రూప కథా సాహిత్యమే నవల అని సర్వే సర్వత్రా పాశ్చాత్యులలో అంగీకరింపబడినది మనోరంజకము అతి విచిత్రమైన జీవిత చిత్రణము 'నవల' అనుట పిండితార్థము నవల అనగా నూత్నమైనది ఆంగ్లభాషలో అర్థము. నేడు ప్రసిద్ధి గన్న ప్రతి వాఙ్మయమునకు విశిష్ట శాఖగా లోకప్రియత గడించుకొన్నది ఈ నవల'.

నవల రచయితలను, విమర్శకులను పాఠకులను అందరినీ అమితంగా ఆకర్షిస్తోంది. ఒకరకంగా ఇది నవలా యుగమని చెప్పవచ్చు. మానవ జీవితంలోని వివిధావస్థలను నవరసభరితంగా చిత్రిస్తూ ఒక మనిషి నిత్య జీవితంలో ఎదుర్కొనే ంాజకీయ, ఆర్థిక, సాంఘిక, నైతిక సమస్యలన్నింటినీ కూలంకుషంగా చర్చించి వీలైతే వాటికి పరిష్కార మార్గాలను కూడా చూపించాలని కోరుకునే రచయితకు తన అభిప్రాయాలను, ఆదర్శాలను, ప్రతిభను పాఠకులకు వెల్లడి చేయటానికి నవలను మించిన శక్తివంతమయిన సాధనం మరొకటి లేదు. అస్పష్టంగా, అసంబద్ధంగా ఉండే జీవితాన్ని సందర్భ సహితంగా చూపుతూ స్పష్టం చేస్తుంది.

ఆధునిక జీవితంలో అన్ని రంగాల్లోను వచ్చే వేగమైన మార్పులను, వైవిధ్యపూరితమైన వాతావరణాన్ని ప్రతిబింబించే శక్తి నవలకు సంపూర్ణంగా ఉంది. ఇది ఎటువంటి వస్తువునైనా, భావాన్నైనా సులభంగా తనలో ఇముడ్చుకోగలదు. అందువల్లనే తెలుగు నవల వీరవిహారం చేస్తూ తక్కిన సాహిత్య ప్రక్రియలను వెనక్కి నెట్టివేసింది. ఇది జీవితం యొక్క అన్ని కోణాలను సమగ్రంగా చిత్రించే సామర్థ్యము గలది. మానవుని సామాజిక, చారిత్రక నిర్వచనం ఇవ్వగలిగిన ప్రప్ర  థమ కళా స్వరూప.

తెలుగులో మొట్టమొదటి నవల నరహరి గోపాలకృష్ణమ చెట్టిగారు వ్రాసిన 'శ్రీ రంగరాజ చరిత్రము' 1872 సంవత్సరంలో ప్రచురింపబడింది. తరువాత వచ్చి పరిపూర్ణమైన నవల కందుకూరి వీరేశలింగం పంతులుగారు రచించిన 'రాజశేఖర చరిత్ర'. నవల అన్న పేరును స్థిరపరచిన వారు కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి గారు 'నవాన్ విశేషాన్ లాతి గృహ్ణాతీతి నవలా' అన్నారు. అంటే క్రొత్త విశేషాలు గలదని అర్థం.

**తెలుగు నవలా రచయిత్రులు – వస్తు వైవిధ్యం**

మొట్టమొదటి తెలుగు నవలా రచయిత్రి జయంతి సూరమ్మగారు 1906లో 'సుదక్షిణా చరిత్ర'ను వ్రాసి మహిళలు కూడా నవలారంగంలో కృతార్థులు కాగలరని నిరూపించారు. అపరాధ పరిశోధక నవలానువాదంలో సీరము సుభద్రాంబ గారు సిద్ధహస్తులు. కథా వస్తువైవిధ్యంలో కనుపర్తి వరలక్ష్మమ్మ గారి  'వసుమతి' అనే నవల ప్రఖ్యాతి గాంచింది.

శ్రీమతులు జయంతి సూరమ్మ, పులుగుర్త లక్ష్మీ నరసమాంబ, సీరం సుభద్రాంబ, కనుపర్తి వరలక్ష్మమ్మ మొదలైన వారు పూర్వతరం వారు శ్రీమతులు మాలతీ చందూర్, అద్దేపల్లి వివేకానంద దేవి, ఇల్లిందుల సరస్వతీ దేవి, మల్లాది వసుంధర వంటి వారు ఈ తరంలో ప్రథమ దశకు చెందిన వారు. ముప్పాళ రంగ నాయకమ్మ, లత, బీనాదేవి, కె.రామలక్ష్మి, కోడూరి కౌసల్యాదేవి, వాసిరెడ్డి సీతాదేవి, సి.ఆనందారామం, మాదిరెడ్డి సులోచన, యద్దనపూడి సులోచనరాణి, ద్వివేదుల విశాలాక్షి, పరిమళా సోమేశ్వర్, ఉన్నవ విజయలక్ష్మీ, వేదుల శకుంతల, డి.కామేశ్వరి, గంటి వెంకట రమణ, కోమలాదేవి, శివరాజు సుబ్బలక్ష్మీ, ఐ.వి.యస్.అచ్యుతవల్లి, తురగా జానకీరాణి, హజరా, రేవనూరి శమంత, కె.రాధాదేవి, పోల్కంపల్లి శాంతాదేవి, ఎ.శ్యామలారాణి, సందుల సుశీలాదేవి,  యలమంచిలి  ఝాన్సీలక్ష్మీ, కావిలిపాటి విజయలక్ష్మీ వంటి పెక్కు మంది ఈ తరానికి చెందినవారు.

సాంఘిక దురాచారాల అంధకారంలో నుంచి సంస్కర్తల చేయుతతో బయటపడిన స్త్రీ లోకం ఈనాడు పురుషునితో సమానంగా అన్ని రంగాలలో కృషి చేయడమే కాకుండా, సాహితీ లోకంలో కూడా సముచిత స్థానాన్ని సముపార్జించుకుంటోంది. రచయితలతో పాటు రచయిత్రులు కూడా అధిక సంఖ్యలో   సమాజానికి పరిచయం అవుతున్నారు.

ఆధునిక రచయిత్రుల రచనలలో ముఖ్యంగా వివిధ రకాలైన స్త్రీ సమస్యలు వస్తువుగా స్వీకరించబడటం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రముఖ రచయిత్రులుగా పేరుపొందిన కొందరి రచనలు పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. ఇంతేకాక తమ నవలల్లో స్త్రీ సమస్యా చిత్రీకరణ చేసిన కొందరికి ఉత్తమ శ్రేణి రచయిత్రులుగా అర్హస్థానాన్ని కూడా సంపాదించి పెట్టింది. వరకట్నం, పునర్వివాహం, నిరక్షరాస్యత వంటి పాత ఇతి వృత్తాలతో పాటు నేటి రచనలలో విద్యార్థినులు, ఉద్యోగినులు, వృద్ధ కన్యలు చోటుచేసుకున్నారు. ప్రత్యేకించి స్త్రీల సమస్యలను అత్యధిక శక్తివంతంగా మహిళలెందరో నవలలుగా రూపొందించారు.

సాతంత్ర్యము రాకపూర్వం నుండి నేటివరకు రచనలు విరివిగా చేస్తున్న రచయిత్రి శ్రీమతి ఇల్లెందుల సరస్వతీదేవి. ఈమె సృష్టించిన 'దరిచేరిన ప్రాణులు' నవలలో 'నిర్మల' తాను చేయని తప్పుకు జీవితాంతం పొందిన శిక్షను, ఆమె పొందిన హృదయ వేదనను పాఠకుల మనసులను కలచివేసినట్లుగా రచించారు.  విజ్ఞానాన్ని పెంపొందించే రచనా ప్రక్రియల ద్వారా తె

లుగు పాఠకులకు సుపరిచితురాలైన సీనియర్ రచయిత్రి శ్రీమతి మాలతీ చందూర్. ఈమె ప్రతిభావంతురాలైన రచయిత్రి ఈ
మె రచించిన 'చంపకం – చెదపురుగులు', రేణుకాదేవి ఆత్మకథ 'మేఘాల మేలిముసుగు', లావణ్య మొదలైన నవలల్లో ఆధుని
క సమాజ స్వరూపాన్ని ఆవిష్కరింపచేశారు.

మాదిరెడ్డి సులోచన ఊహాలోకంలో విహరించకుండా తనకు నిత్యపరిచయమైన సమస్యల్ని ఇతివృత్తంగా తీసుకొని అనేక న
వలలు రాశారు. వీటిలో ముఖ్యంగా స్త్రీల సమస్యల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధవహించి వాటి మీదే దృష్టి కేంద్రీకరించి నవలా రచ
న చేసిన రచయిత్రులలో ఈమె కూడ ఒకరు. ఆధునిక సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న అనంతమైన సమస్యల్ని తన నవల
ల్లో వివరించి వాటికి పరిష్కార మార్గాల్ని చూపించారు. స్త్రీలందరూ సంఘటితంగా సమాజాన్ని ప్రతిఘటించినప్పుడే సమస్యల
ం పరిష్కరించబడతాయని వివరించారు. 'అగ్ని పరీక్ష'లో సరళ, 'సుప్రియ' నవలలో సుప్రియ, 'సుషుప్తి'లో దేవకి, ఎదగని మ
నసులలో హిమబిందు, 'నాగమల్లికలులో రత్న, సాధన, రజని, అందని పిలుపులో అంజని, బిందు పథంలో శారద, అమృత
కలశంలో విజయ మొదలైన స్త్రీ పాత్రలలో చక్కని నవలలను రచించారు.

నానాటికి తెలుగు సాహిత్యంలో రచయితల సంఖ్య అధికమవుతున్న కొద్దీ రచయిత్రుల శాతం కూడ ఎక్కువవుతోంది. న
వలా రచనలో నవీనుల్లో రచయిత్రులదే పై చేయి.  దీనికి కారణం – స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం స్త్రీ జనాభ్యుదయానికై
ప్రణాళికల ద్వారా ప్రత్యేకమైన శ్రద్ధను చూపించడం, దిన, వార, మాస పత్రికలు ప్రతి సంవత్సరం అనేక బహుమతులను ప్ర
కటించి పోటీలను నిర్వహించి ఉత్తమ నవలా సాహిత్య సృజనకు తోడ్పడటం వల్ల మహిళలు అధిక సంఖ్యలో ఆ పోటీలలో ఎ
ాల్గొంటున్నారు.  ఎన్నో సంస్థలు, పత్రికలు మహిళల సాహిత్యాభివృద్ధికి ప్రత్యేక కృషిచేయటం ద్వారా సృజనాత్మకమైన రచనల
ం వారి నుండి వెలువడటానికి దోహదం చేస్తున్నాయి. 'స్త్రీల రచనలను ప్రచురించి, ప్రోత్సహించిన ప్రథముల గృహలక్ష్మీ సంఎ
ాదకులు డాక్టర్ కె.యన్.కేసరి గారు'.
ఏ విధంగా చూసినా రచయిత్రుల సంఖ్య 1950 తరువాత నుండే క్రమక్రమంగా పెరగటం ప్రారంభమైంది. 1975 స
ంవత్సరం తరువాత ఎంతో మంది రచయిత్రులు వందల కొద్దీ నవలలు వెలువరించారు. రచయిత్రుల సంఖ్య పెరిగేందుకు వ
ాస పత్రికలు ప్రచురించే 'అనుబంధ నవలా' పద్ధతి కూడా దాదాపు రెండు మూడు సంవత్సరాలుగా దోహదం చేసింది. పాఠ
కుల్లో స్త్రీల సంఖ్య బాగా పెరగటం, ఆ పాఠకుల అభిరుచులకు అనుగుణంగా రచయిత్రులే వ్రాయటం వల్ల వంటింటి విశేషా
ల దగ్గర నుండి, సీరియల్ నవలల వరకు స్త్రీల రచనలే పత్రికలలో సగభాగంపైగా ఆక్రమించుకుంటున్నాయి. అందువల్లనే
ఈ దశాబ్దంలో నవల, నవలామణుల హస్తగతమై అపూర్వమైన ప్రచారం పొందింది. నవలలకు ఎనలేని ప్రఖ్యాతి, ప్రాభవము
లభించడం, సాహిత్య చరిత్రలోనే నూతనమైన పరిణామం. అధిక సంఖ్యలో మహిళలు నవలలు వ్రాయడం తెలుగు సాహిత్య
ంలో సగర్వంగా పేర్కొనదగ్గ విషయం.

**అగ్ని పరీక్ష :** సంసార రథానికి స్త్రీ పురుషులు జోడు గుర్రాలు. ఏ ఒక్కరూ తమ బాధ్యత మరచిపోయినా, సక్రమంగా నిర
్వర్తించకపోయినా ఆ ఇల్లు నరకమే అవుతుందని రచయిత్రి ఈ నవలలో సరళ, రఘు జీవితాల ద్వారా నిరూపించారు. సరళ
అత్తగారు సుందరమ్మ తన కూతురు బాగోగులు గురించి రాత్రింబ వళ్ళు ఆలోచిస్తుందే గాని కోడలంటే నిరసన. ఆమె కూడా
ఒక ఇంటి కూతురనే సంగతి విస్మరించింది. అత్తగారు చేసే ఖర్చులకు హద్దు లేకుండా పోవటంతో  తను కూడా ఉద్యోగం
చేయాలని నిర్ణయించుకుంది. సంసారంలో స్త్రీ పాత్ర వంటింటి వరకే పరిమితం కాదనుకుని భర్త సమస్యలు కష్ట సుఖాలు ప
ంచుకోవాలని ఉద్యోగంలో చేరింది.

ఆ ఇంటి పరిస్థితి అర్థమైంది. తను యెలాంటి మార్పులు తెచ్చినా అత్తగారు సహించలేదు. భర్త స్వయంగా ఏ విషయ
ంం నిర్ణయించుకోలేడు. రఘు బాధ్యతలతో సతమతమైపోతూ, వాటిని మర్చిపోవడానికి తాగుబోతుగా మారాడు. ఫలితంగా ఉ
ద్యోగం పోయింది. భార్య మీద అనుమానంతో వేధించుకుతిన్నాడు.  రఘు బలహీనుడు కావటంతో, చెడు అని తెలిసినా, వ
క్రమార్గంలో పయనించి తన జీవితమే కాక సరళ పిల్లల జీవితాన్ని కూడా నరకప్రాయం చేసి చివరకు పిచ్చాసుపత్రి పాలయా
్యడు. మంచిని తెలుసుకొని ధైర్యంగా నిలబడి ఎవరన్నా అడ్డుపడితే శాసించి, శిక్షించి బ్రతుకుబాటలోని గతుకులను పూడ్చుకు

ంటే రఘు లాగా ఎవ్వరూ బలికారు. సరళ జీవితం కూడా సుఖంగా సాగిపోయేది. భర్త అసమర్థత వల్ల ఆమె బ్రతుకు కడాా నరకప్రాయం అయింది.

**సుప్రియ :** సుప్రియ, సిద్దార్థ భార్యభర్తలు. సుప్రియ తల్లి కళ్యాణి కుష్ఠు వ్యాధిగ్రస్తురాలు. పునరావాస కేంద్రంలో ఉంటున్న కళ్యాణి తనకు పోషించే శక్తి లేక పుట్టిన బిడ్డను పిల్లలు లేక అలమటిస్తున్న వాసుదేవరావు దంపతులకు బాధా తప్త హృదయంతో ఇచ్చివేసింది. సుప్రియ వారి దగ్గరే పెరిగి పెద్దదవుతుంది. సిద్దార్థ అక్క గౌతమి, సుప్రియకు కూడా ఆ వ్యాధి ఉంటే తన తమ్ముడికి కూడా సంక్రమిస్తుందనే భయంతో వారిని దూరం చేసింది. ఒక దుర్ముహూర్తాన సుప్రియను సిద్దార్థ స్నేహితుడు ప్రసాద్ అనుభవిస్తాడు. ఈ దారుణం ఆమెలో తెచ్చిన అనేక మార్పులతో జీవితం ఎన్నో మెలికలు తిరిగింది.

యుగయుగాలుగా పురుషాధిక్య సమాజంలో పురుషుని దయాదాక్షిణ్యాలపై స్త్రీ ఆధారపడేది. అతను ఎన్ని తప్పులు చేసినా ఒప్పులుగా భావించి క్షమించడమే కాక, క్షమించండి అంటూ అతని పాదాలపై వాలిపోయేది. ఈనాడు సుప్రియ తనను అలక్ష్యం చేసిన భర్తను ప్రాధేయపడకుండా గొప్ప సైంటిస్టు కావాలనే దృఢ సంకల్పంతో తను ఎంచుకున్న ఆనంద పదంలోకి మరల సిద్దార్థ తను చేరవచ్చినా వెనక్కి చూడక – అల్పులకు అందనంత సేవా సౌభాగ్యాలతో ఉన్నతమైన ఆదర్శ మార్గంలో పయనించింది.

**సుషుప్తి :** గోవిందు కుమ్మరివాడు. నిరక్షరాస్యుడు, స్కూల్ టీచర్ అయిన దేవకిని ప్రేమించాడు. ఆమె అతనిని తిరస్కరించింది. మనిషికి ఆశ ఉండటం తప్పు కాదు కాని అందుబాటులో ఉన్నదానినే ఆశించాలి. దూరంగా కనిపించే చందమామ అందం చూసి ఆనందించటానికి బావుంటుందే గాని పట్టుకోవడం అసాధ్యం. ఒకప్పుడు పురుషుడు స్త్రీ కన్నా అధికుడైతేనే భర్తగా అర్హుడన్నారు. కాలం మారుతోంది. ఇప్పుడు సమానస్థాయిలో ఉన్నవాడిని వివాహం చేసుకుంటున్నారు. ఏ అర్హత లేని గోవిందును చేసుకొని దేవకిలాంటి అమ్మాయి అతని ఇంట్లో ఇమడలేదు. అన్ని విధాలా భార్య ఉన్నత స్థితిలో ఉంటే భర్త తనను తాను కించపరుచు కుంటాడు. ఆ కారణం చేత దేవకి అతనిని తిరస్కరించింది. గోవిందులాంటి మనుషులకు చరిత్ర ఉండదు. ఉన్నా ఎవరికి అక్కర్లేదు. ఆ విధంగా దేవకి స్మృతి మాత్రం అతని జీవితంలో మిగిల్చి మాయం అయింది. గోవిందు భార్య సుక్కిని శీలవతి కాదని ఇంట్లో నుండి వెళ్ళగొడితే దావూద్ చేరదీశాడు. ఈ సమాజం దృష్టిలో తప్పు చాటుగా చేసినంతవరకు తప్పు లేదు. బయటపడితేనే తప్పు. సుక్కి తప్పు బయటపడనంత వరకు అందరూ ఆమెను గౌరవించారు. బయటపడిన వెంటనే నిర్దాక్షిణ్యంగా భర్త చేత ఆమెను వెళ్ళగొట్టించారు.

**ఎదగని మనసులు :** హేమ, కళమ్మ అక్క చెల్లెళ్ళు, వారి పిల్లలు హిమబిందు, హర్షవర్ధన్, హిమబిందు వాళ్ళు చాలా ధనవంతులని గ్రహించిన హర్షవర్ధన్ ఆమెకు కల్లబొల్లి కబుర్లు చెప్పి పెళ్ళి చేసుకుందామన్నాడు. అతని అందానికి దాసురాలైన హిమబిందు ఒప్పుకుంది. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రుల గుండెలు మండిపోయాయి. బిందు తండ్రి రాజారామ్ తన స్నేహితుడైన డాక్టర్ పూర్ణ చంద్రరావుకు ఈ విషయం చెప్పాడు. పూర్ణ చంద్రరావు వేసిన పథకం ప్రకారం రాజారాం తనకు ఆస్తి లేదని కపట నాటకం ఆడాడు. ఆస్తిని చూసి పెళ్ళి చేసుకోవాలనుకున్న హర్షవర్ధన్ ఈ విషయం విని బిందును చేసుకోనని వెళ్ళిపోయాడు. తర్వాత మురళీకృష్ణ బిందు ద్వారా కథంతా విని ఆమెనే వివాహం చేసుకోవాలనుకొని నిర్ణయించుకున్నాడు.

**నాగమల్లికలు :** ఆధునిక స్త్రీల జీవితాల్లో ఎదురయ్యే ప్రేమ. పెళ్ళి, పురుష ప్రపంచంలో మసలేటప్పుడు ప్రత్యక్షంగా కనిపించే విలువలు, సమస్యలు ఎన్నెన్ని రూపాల్లో ఉంటాయో చెప్పడానికి రత్న–శివరామ్, సాధన–చక్రపాణి, రజని–రంగారావు ఈ నవలలో ప్రతినిధులు.

సంఘం విధవల నెత్తిన లేనిపోని నియమాలు రుద్ది అవినీతిని ప్రోత్సహిస్తోంది. భర్త చనిపోయిన వెంటనే సుందరమ్మ రావు గారి పంచచేరి తన కూతురు రత్నని పెంచి పెద్ద చేసింది. తల్లికి ఇంక భారం కాకూడదని తాగుబోతు, జూదరి అయిన శివరామ్‌ని పెళ్ళి చేసుకొని అత్తవారింట్లో తన వ్యక్తిత్వం నిలుపుకోవడానికి ప్రయత్నించింది. సాధారణమైన స్త్రీకి ఉండే కోర్కెలు కూడా ఆమె విషయంలో నెరవేరలేదు. చివరికి తాగుబోతు, వ్యభిచారి అయిన భర్తను తన అప్యాయతానురాగాలతో మనిషిగా మార్చుకొంది.

రజని భర్త అనుమానం మనిషి. తమ్ముడి వరస అయ్యే పరాయి మగాడితో మాట్లాడినా సహించలేడు. చంచలమైన స్వభావం కలవాడు. ఎప్పుడు కోపం వస్తుందో, ఎప్పుడు సంతోషం వస్తుందో తెలియదు. రంగారావు భార్యను శాసించటమే తన పక్కుగా భావించాడు. ఆమె ఆశయాలను నిర్దాక్షిణ్యంగా విమర్శించాడు. సంసారం బయట పడకూడదని రజని మౌనమే శరణ్యమనుకొంది. ఆర్థిక స్తోమత ఉన్నప్పటికీ రంగారావుతో విడిపోయి బ్రతికే మనో నిబ్బరం లేదు. అందుకే జీవితంతో రాజీపడింది.

చక్రపాణి ప్రపంచంలో డబ్బుతోనే గౌరవం పెరుగుతుందనుకొనే మనస్తత్వం కలవాడు. తన దురాశకు సాధనను ఆహుతి చేయాలనుకుంటాడు. పనులు జరిపించుకోవడానికి భార్యను విలాస వస్తువుగా ఉపయోగించుకుంటాడు. భార్య శీలాన్ని ఎరగా పెట్టి ఉన్నత పదవులు అలంకరించాడు. దానితో సాధన త్రాగుడుకు బానిసైంది. డబ్బు, అధికారం, హోదా కావాలనుకునే చక్రపాణిని అసహ్యించుకొని అతనితో ఉండలేక విడిపోయి చదువుకోవటానికి నిర్ణయించుకొంది.

**అందని పిలుపు :** మాతృత్వం స్త్రీకి మహత్తరమైన, వరమైనా అంజని పాలిట అది అభిశాపమై, అమితమైన మన:క్లేశం కలిగించింది. నా తండ్రి ఎవరిని నిలదీసి ప్రశ్నించిన కొడుక్కి సంజాయిషీగా ఆమె వ్రాసిన కష్టకథే ఈ నవల. డ్రామా కంపెనీలో చింతాలు, కూతుర్ని చేర్చాడు. తర్వాత ధనకాంక్షతో కూతురు  అంజనీని ఒక జమిందారు దగ్గరకు పంపుతాడు. పెళ్ళి చేసుకుంటాననే అందమైన వంచనతో ఆ జమిందారు ఆమెను మోసగించి వెళ్ళిపోయాడు.  తను గర్భవతి అని తెలుసుకున్న అంజని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. శ్రీహరి ఆమెను రక్షించి తన ఇంటికి తీసుకువెళ్ళాడు. శ్రీహరికి, అతని భార్య, ప్రేమకి ఒక్క నిమిషం పడదు. ప్రేమకి భర్తంటే హేళన. భర్త మీద అనుమానంతో ప్రేమ విడాకులు తీసుకొంది. సంఘం బారి నుండి అంజనిని రక్షించడానికి వివాహం చేసుకున్నాడు. కన్న కొడుకు మదన్ చేత కులత అనిపించుకున్నందుకు అంజని మానసిక వేదనతో మరణించింది.

**బిందు పథం :** శారద మతాంతర వివాహం చేసుకొని అందరికీ దూరమైంది. హిమబిందుకు తల్లి అయింది. భర్త అమెరికా వెళ్ళి మరల తిరిగి రాలేదు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని శారద మంచి డాక్టరుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది. భర్త విన్‌స్టన్ ప్రసాద్ ఆరోగ్యం బాగుండలేదని తెలిసిన తరువాత, అన్నీ మరచి అతన్ని చూద్దాం అనుకొంటే అతని రావద్దని వ్రాశాడు. దానితో ఆమె మనసు ఆలోచనలతో చెదిరి ముగ్గురి పేషెంట్ల ప్రాణాలు బలికొంది. బ్రతికి నింద మోయలేక ఆత్మహత్య చేసుకుంది.

శ్యామ్ భార్య సరళ డాక్టర్ శారద నిర్లక్ష్యం వల్ల చనిపోయిన వారిలో ఉంది. భార్య మరణం అతనిని కృంగదీసింది. తన తల్లి కారణంగా చనిపోయిందని తెలుసుకున్న బిందు శ్యామ్‌ని తన ఇంటికి తీసుకువచ్చి, ఓదార్చి మనిషిని చేసింది. ఒకరినొకరు చేరువయ్యారు. ఫలితంగా బిందు గర్భవతి అయింది. ఆ విషయం తెలుసుకున్న శ్యామ్ బిందు శీలవతి కాదనే అనుమానంతో ఆ ఇల్లు వదలి వెళ్ళిపోయాడు.

సాంఘిక నియమాలు ఉల్లంఘించి బిందు తల్లి కాబోతుంది. ప్రతి క్షణం బ్రతుకు కోసం పోరాడింది. ప్రతి నిమిషం అజ్ఞానంతో తోటివారు అవహేళనను భరించింది. బంధువులే అవమానించారు.

**అమృత కలశం :** స్త్రీల విద్యా వ్యాసంగానికి నేటికీ మధ్య తరగతి ఇళ్ళల్లో ఉన్న ప్రతిఘటనకు రూపకల్పన అమృత కలశం. ఆడపిల్ల చదువు పెళ్లికి ముందు సమస్యే – పెళ్ళయ్యాక సమస్యే. ఆదిలో అన్న సహకరించినా, ఆపైన భర్త ప్రోత్సహించినా, పుట్టింటా, అత్తింట కూడా చదువుకుని తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకొని, సంసారాన్ని చక్కదిద్దుకోవాలంటే మధ్య తరగతి మహిళ ఎదుర్కొనే ఇబ్బందులు, అడ్డంకులకు దర్పణం ఈ నవల.

స్త్రీని అర్థం చేసుకొని అంచనా వేయలేరు. అలాంటి స్త్రీ సమస్యలకు సానుభూతి చూపలేరు. విజయ మెట్రిక్ అయిపోయిన తర్వాత వివాహం రఘుతో జరిగింది. అత్త అలివేలమ్మకు విజయను చూస్తే ఒళ్ళు మంట. స్త్రీ అంటే ఎప్పటికీ ఎవరిమీదో ఆధారపడి, చీటికీ మాటికీ అలక సాగిస్తూ కంటతడి పెట్టుకోవాలని ఆమె భావన. దానికి విరుద్ధంగా ప్రవర్తించే విజయను ఎ

లా సాధించాలా, ఎలా నొప్పించాలా అని చూస్తుంది. విజయ వ్యక్తిత్వం గల స్త్రీ అందరికీ అది నచ్చదు. స్త్రీ అంటే తనకు అన్యాయం జరిగిందని ఏడుస్తూ అంగలారుస్తూ, మాటి మాటికి కన్నీరు ఒత్తుకుంటే అందరి సానుభూతి ఉంటుంది.

**పుణ్య పురుషులు :** శ్రీపతిరావుగారి కుమార్తె సుజాత అందగత్తె ఆమె జీవితంలో తారసపడిన వారు ఆమె యవ్వనాన్ని జుర్రుకొని, ఐశ్వర్యాన్ని దోచుకొని ఆమెను అధోపాతాళానికి తోసివేస్తారు. విజయసారధి అమ్మాయిలను తనచుట్టూ తిప్పుకుని అవసరం తీరిన తర్వాత శలభాల్లా మాడుస్తాడు. అతని చుట్టూ తిరిగిన సుజాత జీవితం పాడయింది. సుజాత భర్త కూతురుని తీసుకుని దూరంగా వెళ్ళిపోయాడు. మరొక అమ్మాయి రజని నల్లుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ రకంగా అత ని చేతిలో బలైన ఎందరో అభాగినులు ఉన్నారు.

సుజాత చెల్లెలు జ్యోతికి టీలో మత్తు మందు కలిపి విజయసారధి బలాత్కరించబోయాడు. ఆ సమయానికి సుజాత వచ్చి జ్యోతిని కాపాడింది. ఎందరో అభాగినులు అతని కామవాంఛకు బలైనారని, అటువంటి దుష్టుడిని శిక్షించటానికి ఒకటే మా ర్గం అనుకొని గునపంతో పొడిచి చంపింది. 'పుట్టిన దగ్గర నుండి ఆడది అబల, అబల అంటూ, నువ్వు అలంకార వస్తువువు, మగవాడు బలవంతంగానైనా నిన్ను పొందగలడన్న పిరికి తనం నూరిపోశారు నాన్న. దాన్ని కూలద్రోశాను'అని తండ్రితో అ ంటుంది. సుజాత ఒక దుష్టుడిని, చీడ పురుగుని శిక్షించడానికి అదే సరైన మార్గం అనుకుంది. తప్పులు విచారించి శిక్షించడా నికి న్యాయ స్థానాలున్నాయి కాని న్యాయస్థానం అటువంటి వారి జోలికే వెళ్ళదు. మానభంగం చేసినవాడు బహిరంగంగానే తిరుగుతాడు కాని సంఘం ఆడదాన్నే పతిత అంటూ ముద్రవేసి కాకుల్లా, గద్దల్లా పొడుచుకు తింటుంది. అని రచయిత్రి అభి ప్రాయం.

**పంతులమ్మ :** సుచరిత ఒక బాల వితంతువు. జీవితం గడవటానికి పంతులమ్మగా ప్రవేశించింది. కాని అందం, మంచి తనం ఆమెను అవమానాలకు గురిచేశాయి. ఆమెపై అడుగడుగునా నిందలు, అపవాదులు ! పల్లెటూళ్ళల్లో పంతులమ్మ పదవే ఒక సమస్య పనిచేసి అధికారుల ప్రశంసలందుకుంటే తోటి ఉపాధ్యాయులతో ఒక విమర్శ పాఠం చెప్పేవారు చెప్తారు. లేని వారు లేదు, నెలనెలా జీతం తీసుకుంటూ అలా ప్రవర్తిస్తే విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయనే ఉద్దేశ్యంతో సుచరిత నిజ మైన ఉపాధ్యాయినిలా శ్రమపడినందుకు అడుగడుగునా అవమానాలే ఎదుర్కొవలసి వచ్చింది. పురుషుడు ఎన్ని తప్పులు చేసి నా తలెత్తుకు తిరగగలుగుతాడు. ఆ ధైర్యం వాళ్ళకు పుట్టుకతో వచ్చింది. లోకం అతనిని వేలెత్తి చూపదు. కాని స్త్రీ విషయంల ో అలా కాదు. వీళ్ళు మానసికంగా బలహీనులని తెలిసి స్త్రీని స్త్రీయే వేలెత్తి చూపిస్తుంది.

సుచరిత రఘును ప్రేమించింది. వివాహం చేసుకోవడానికి సంఘం ఏర్పర్చిన బంధనాలను తెంచుకోలేక బాధపడుతుంది . విధవను విశాల హృదయంతో స్వీకరించినా సంఘం ఊరుకుంటుందా ! అనే భయం ఆమెను పీడిస్తుంది. సాంప్రదాయాల పేరుతో పిరికిగా పండులాంటి జీవితాన్ని పాడు చేసుకోవడానికి ఇష్టపడక రఘును వివాహం చేసుకుంది. రఘువంటి విశాల హృదయులు ముందుకు వచ్చినప్పుడే పునర్వివాహాలకు తావుంటుంది. సంప్రదాయాల పేరుతో వితంతువుల జీవితాలు బలికా వు. అప్పుడే చుక్కాని లేని కొంతమంది జీవిత నావలు దరిచేరుకుంటాయనే ఉద్దేశం ఈ నవల ద్వారా వెల్లడవుతుంది.

సంఘ వ్యవస్థలోని అస్తవ్యస్తాలకు, దురాచారాలకు వ్యక్తులు – ముఖ్యంగా స్త్రీలు ఏ విధంగా బలి అవుతున్నదీ పురుషుల కన్నా స్త్రీలకే ఎక్కువగా అనుభవంలో ఉండటం వల్ల, ఆ లోటుపాట్లను ఎత్తిచూపుతూ ఈమె వ్రాయడం వల్ల సాంఘిక ప్రయో జనం గల నవలలను వీరి నుండే వచ్చాయి. వరకట్నాలు, వర్ణాంతర వివాహాలు, ఆధునిక సమాజంలో స్త్రీ యొక్క స్థానం – మొదలైన స్త్రీ సమస్యలను ఈమె చర్చించినంత వాస్తవంగా ఎవరు చర్చించలేదు. అందుకే ఈ రకమైన విషయాలను వస్తువు గా తీసుకుని వ్రాసిన ఈమె నవలలు పాఠకులను మెప్పించటమే కాకుండా వారిని కొంత ఆలోచింప చేస్తున్నాయి. అంతేకాక ఈమెకు తార్కిక దృష్టి కూడా ఉండటం వల్ల వారు తీసుకున్న ఇతివృత్తాల పరిధిలో తార్కిక దృష్టితో ఆలోచించి కొన్ని సమస్య లకు పరిష్కార మార్గాలను కూడా చూపించగలుగుతున్నారు. మాదిరెడ్డి సులోచన సంసారంలోని ఎత్తు పల్లాలను, ఆడవారి ఆ వేదనలను, ప్రస్తుత సమాజంలో స్త్రీ స్థానాన్ని అవగాహన చేసుకుని సూటిగా సమస్యను చెప్పి సరళంగా, సహజంగా వర్ణిస్తు న్నారు.

గత మూడు దశాబ్దాలుగా రచనలు కొనసాగిస్తున్న ఈమె ఊహాలోకంలో విహరించకుండా తమకు నిత్య పరిచితమైన స ామాన్య గృహ వాతావరణాన్ని గ్రహించి మధ్య తరగతి మనస్తత్వాన్ని, సమస్యల్ని ప్రధానంగా చిత్రిస్తున్నారు. వీరి నవలల్లో ప్రే మలూ, పెళ్ళిళ్ళూ కొన్ని, టీనేజర్స్ కొరకే ఉద్దేశింపబడినవి కొన్ని, పల్లె వాసుల ఆత్మీయతను ప్రతిబింబించేవి కొన్ని, తరాల వ

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.4, Issue-1(1), January, 2017
Impact Factor: 4.535; Email: drtvramana@yahoo.co.in

ార్పుకు, అంతస్తుల అంతరానికి అద్దం పట్టినవి కొన్ని, ఉద్యోగం చేయటం వల్ల స్త్రీ అనుభవించే సాధక బాధకాలు చర్చించినవి కొన్ని, ఆర్థిక సమస్యలను విడమర్చినవి కొన్ని, వర్ణాంతర వివాహాలు, వరకట్నాల ఉపద్రవాలు, రాజకీయాలను తడిమి చూసినవి కొన్ని ఈ రకంగా విషయ వైవిధ్యంతో నవలలెన్నో వచ్చాయి.

సంఘంలో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వల్ల ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ బాహ్య స్వరూపంలో వచ్చినంత త్వరగా అంతరంగిక ప్రవృత్తులతో రాలేదు. ఈ కారణాన వచ్చే ఒడిదుడుకులు అటు కుటుంబంలోను, ఇటు సంఘం జీవితంలోనూ స్త్రీ మాత్రమే ఎదుర్కోవలసి వస్తుంది. స్త్రీలు మాత్రమే అర్థం చేసుకోగలిగిన ఈ విచిత్రమైన సంఘర్షణ మాదిరెడ్డి సులోచన మాత్రమే సమర్థవంతంగా చిత్రించగలిగారు.

ప్రతి నవలల్లో మానవీయ విలువలు ప్రస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈమె కుటుంబ జీవిత సమస్యలను మాత్రమే చిత్రించటం లేదు. ఈనాటి స్త్రీ ఉద్యోగినిగా, సంఘ సేవికగా, రాజకీయనేత్రిగా బహుముఖమైన జీవితాన్ని దర్శించగలుగుతోంది. ఆ పరిజ్ఞానం ఈమె నవలల్లో కనిపిస్తుంది. 'అగ్ని పరీక్ష', 'అందని పిలుపు', 'అమృత కలశం', 'ఎదగని మనసులు', 'పుణ్య పురుషులు', 'నాగ మల్లికలు', 'బిందుపథం', 'శిక్ష', 'సుప్రియ', 'సుషుప్తి' మొదలైన నవల్లో స్త్రీ వేదన కనబడుతుంది.

ఈనాటి స్త్రీల సమస్యలు కోకొల్లలుగా వున్నాయి. ఈ సమస్యల్లో చదువుకున్న స్త్రీవి, చదువులేని స్త్రీవి అనే తేడా కనిపించదు. మహిళల సమస్యలు ఒకే రీతిలో ఒకే విధంగా లేకుండా వైవిధ్యంతో కూడుకున్నవి అనేక రకాలు.

**మాదిరెడ్డి సులోచన నవలల్లో మానవీయ విలువలు :**

మాదిరెడ్డి సులోచన గారి ఎదగని మనషులు, బిందు పథం మొదలైన స్త్రీల నవల్లో మనకు మానవీయ దృక్పథం కనిపిస్తుంది. నేటి కాలంలో జరుగుతున్న యథార్థ సంఘటనలను మాదిరెడ్డి సులోచన మనసుకు హత్తుకునే విధంగా రచించారు. ఇంతకు ముందు రోజుల్లో ఉమ్మడి కుటుంబాలుగా గ్రామీణ జీవనం చేస్తూ అందరు కలిసి ఉండి, నేడు వ్యక్తి కుటుంబాలుగా మారి తల్లిదండ్రులకు దూరంగా ఉండే విధానాన్ని కనిపెంచిన తల్లిదండ్రులను వేరుగా ఉంచి, నేను నా భార్య, నా పిల్లలు అనే భావన కలిగి ఉండే విధానాన్ని వ్యతిరేకించడం జరిగింది. కని పెంచిన తల్లిని ఓల్డ్‌ఏజ్ హోమ్‌కు పంపే నేటి సంస్కృతిని ఈమె నిరసిం చారు. స్త్రీలు ఒంటరిగా బతకగలిగే స్థితి నేటికీ లేకపోవడాన్ని చూసి రచయిత్రి ఆవేదన చెందుతారు. ఈవ్ టీజింగ్ పోరున తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్న నేటి యువతులను, వరకట్నాల పేరున జరుగుతున్న మరణాలను, రౌడీల, గుండాల పశువాంఛలకు అనునిత్యం బలికాబడుతున్న అనేకాది మానవీయ దృక్పథంలో ఆలోచించే విధంగా నవలలను, కథలను చిత్రించి స్త్రీ సమాజానికి వెలుగునిచ్చే విధంగా ఉపకరించారిన చెప్పవచ్చు. వీటిలో ముఖ్యమైనవి సుషుప్తి, నాగమల్లికలు, ఎదగని మనసులు.

స్త్రీ మీద జరిగే శారీరక, మానసిక, హింసలు, దౌర్జన్యాలు నశించాలని, స్త్రీలు ఎదుర్కొంటున్న శ్రమ దోపిడి, అణచివేత, అన్యాయం, అసమానతలు తొలగి పోవాలంటే పురుష సమాజం మానవీయ దృక్పథంతో ఆలోచించాలని మాదిరెడ్డి సులోచన తన నవలల ద్వారా గుర్తుచేశారు.

**పరిష్కారం మార్గాలు :**

**ఎదగని మనసులు :** వావి వరసల చింతలేని తరుణ వయస్కుల తహతహలను, తబ్బిబ్బులను, హృద్యంగా చిత్రీకరించే స్వభావ పరిశీలనాత్మక నవల. ఎదగని మనసులతో తప్పటడుగులు వేసినప్పటికి తర్వాత తమ తప్పులు బిందు, హర్షవర్ధన్ గ్రహిస్తారు. యువతరం ఆలోచన లేకుండా ఆవేశంతో అడుగు వేయకూడదని సంఘం విధించిన కొన్ని కట్టుబాట్లను అనుసరించాలని రచయిత్రి ఈ నవలలో సూచించారు.

**నాగమల్లికలు :** ఈ నవలలో ముగ్గురు యువతుల వ్యక్తిత్వాలను గురించి రచయిత్రి విపులీకరించారు. రత్న దుర్మార్గుడైన భర్తను తన అభిప్రాయాల కనుగుణంగా మార్చుకుంటే, సాధన భర్త ప్రవర్తన నచ్చక విడిపోయింది. రజని జీవితంతో రాజీ పడిపోయింది. ఏ స్త్రీ అయినా తన ప్రేమానురాగాలతో, దుర్వ్యసనాలకు లోనయిన పురుషుడిని మార్చుకోవచ్చని రత్న జీవితం ద్వారా నిరూపించారు.

**అందని పిలుపు :** మగవాడి దురహంకారానికి బలి అయిన అంజలి లాంటి వాళ్ళే సంఘం చేత ఈసడించబడుతున్నారే కాని మగవాడు ఎన్ని తప్పులు చేసినా తలెత్తుకు తిరగగలుగుతున్నాడని ఈ నవల ద్వారా చెప్పారు.

**బిందు పథం :** కాలంతో పాటు సాంఘిక విలువలు మారుతున్నాయని వాటి దృష్ట్యా ఇంకో వివాహం చేసుకున్నా తప్పు లేదని తండ్రి బిందుకు నచ్చజెప్పబోయాడు. చివరికి శ్యామ్ బిందును భార్యగా అంగీకరించడంతో కథ సుఖాంతమవుతుంది. స్త్రీకొక న్యాయం, పురుషుడికో న్యాయం అనిపెట్టటం వల్ల స్త్రీల పతనానికి కారణం మగవాళ్ళేనేమో ! అనే సందేహాన్ని రచయిత్రి వెలిబుచ్చారు.

**అమృత కలశం :** విజయ ఎన్నో కష్టాలకు ఎదురు నిలిచి తను అనుకున్నది సాధించింది. పిల్లలు పల్లవి, రాజీవ్‌లను సమర్థుల్ని చేసింది. పరిస్థితులకు ఎదురు నిలిచిన వాళ్ళే జీవితంలో అనుకున్నవి సాధించగలరని రచయిత్రి ఈ నవల ద్వారా వ్యక్తీకరించారు.

నవలా ప్రక్రియలో మాదిరెడ్డి సులోచన వస్తువైవిధ్యంతో, విలక్షణ శైలితో రచించిన ఈమె నవలలు స్త్రీ సమస్యలకు దర్పణం పడతాయి. ఆధునీక జీవితంలో అన్ని రంగాలలోనూ వచ్చే వేగవంతమైన మార్పులను గమనిస్తూ, వైవిధ్యవంతమైన వస్తు వైవిధ్యంతో సమాజాన్ని ప్రతిబింబించే పలు నవలలను రచించారు స్త్రీల సమస్యలను అన్ని కోణాలలో సమగ్రంగా చిత్రించారు. స్త్రీ సమస్యలకు మూలాల్ని, వాటి పరిష్కార మార్గాల్ని తన నవలల్లో వివరించారు.

**ఆధార గ్రంథాలు :**

1. అగ్ని పరీక్ష – నవభారత్ బుక్ హౌస్, విజయవాడ, ఆగస్ట్ 1975.
2. అందని పిలుపు – యం.శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, జూన్ 1977.
3. అమృత కలశం – నవసాహితీ బుక్ హౌస్, విజయవాడ, నవంబర్ 1984.
4. ఎదగని మనసులు – యం.శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, ఫిబ్రవరి 1977.
5. పుణ్య పురుషులు.
6. నాగమల్లికలు – నవభారత్ ప్రచురణలు, విజయవాడ, 1976.
7. బిందు పథం – డీలక్స్ పబ్లికేషన్స్ – విజయవాడ, నవంబర్ 1981.
8. శిక్ష – శ్రీ మహాలక్ష్మీ బుక్ ఎంటర్ ప్రైజెస్, మార్చి 1985.
9. సుప్రియ – నవ భారత్ బుక్ హౌస్, విజయవాడ, జనవరి 1982.
10. సుషుప్తి – యం.శేషాచలం అండ్ కో, ఏప్రిల్. 1975.



**రచయిత్రి గురించి :** సయ్యద్ ఆఫ్రీన్ బేగం గారి జన్మస్థలం బాన్సువాడ, కామారెడ్డి జిల్లా. వీరు ఎం.ఎ. తెలుగు అధ్యయన శాఖలో తెలంగాణ విశ్వ విద్యాల యం నుండి పీ.జీ. పట్టా పొందారు. అంతేకాకుండా ఎం.ఎ.(ఆంగ్లం)లో పీ.జీ.పూర్తి చేశారు. వివిధ సాహిత్య పత్రికల్లో 7 వ్యాసాలు ప్రచురణలు పొందాయి. దీనితో పాటు 2 జాతీయ సదస్సులో వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారు. డిగ్రీ స్థాయిలో తెలుగు సాహిత్యంలో మొదటి ర్యాంకు రావడం తో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక అవేర్‌నెస్ సొసైటీ ఘనంగా సన్మానించి "ప్రతిభ అవార్డును" ప్రధానం చేశారు. విశాఖపట్నం, మానస సాహిత్య సాంస్కృతిక అకాడమీ విజయవాడ సంస్థ సన్మానించి "గురుజాడ అవార్డు" తో సత్కరించారు. అలాగే తెలంగాణ విశ్వ విద్యాలయానికి టాపర్‌గా నిలిచారు. జీ.ఆర్.మెమోరియల్ వేల్ఫేర్ సొసైటీ నిజామాబాద్ వారు సన్మానించి మెడల్‌ను ప్రధానం చేశారు.